1st Year
Happy Work Anniversary.


షణ్ముఖ
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 157 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 23 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 157 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 23 April 2025 PAGES : 8 PRICE : 3/-

## కశ్మీర్ లో పర్యాటకులపై
# ఉగ్రదాడి దారుణం



**జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి**
**పర్యాటకులే లక్ష్యంగా నరమేధం**
**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 22)**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి తనను తీవ్రంగా కలచివేసిందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ అర్థరహిత హింసాకాండను అత్యంత తీవ్రమైన పదజాలంతో ఖండిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ దురదృష్టకర ఘటనపై చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన దాడి అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడటం పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు తన హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, ఈ దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చంద్రబాబు నాయుడు తన ప్రకటనలో వివరించారు.

# అంతా జగన్ ఆదేశాలతోనే..

**పార్టీ ఫండ్ ఎక్కువ వచ్చేలా మద్యం విధానం**
**సిట్ విచారణలో గుట్టు విప్పిన కెసిరెడ్డి**
**జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికి ప్రతి నెలా రూ.50-60 కోట్లు**
**మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, బాలాజీలకూ వెళ్లేవి**
**సత్యప్రసాద్‌కు కన్ఫర్డ్ ఐఏఎస్ ఇస్తామని ప్రలోభపెట్టారు**
**మొత్తం ముడుపులు రూ.3,200 కోట్లు**
**బంగారం కొనుగోలు, షెల్ కంపెనీలు, స్థిరాస్తి సంస్థల ఖాతాల్లోకి మళ్లింపు**
**ముడుపులిచ్చిన కంపెనీలకే సరఫరా ఆర్డర్లు**
**రాజ్ కెసిరెడ్డి రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న సిట్**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 22)**



విజయవాడ జీజీహెచ్‌లో పరీక్షల అనంతరం రాజ్ కెసిరెడ్డిని కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

వైకాపా హయాంలో అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టిలరీల నుంచి రాజ్ కెసిరెడ్డి ప్రతి నెలా రూ.50-60 కోట్ల ముడుపులు వసూలు చేసి.. ఆ మొత్తాన్ని నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలతో పాటు బాలాజీ అనే మరో వ్యక్తికి అందజేసేవారని సిట్ దర్యాప్తులో గుర్తించింది. 2019-24 మధ్య ఇలా ఏకంగా రూ.3,200 కోట్ల ముడుపులు వసూలు చేసినట్లు నిర్ధారించింది. ఈ మొత్తం కుట్ర రూపకల్పన, ముడుపుల వసూళ్ల నెట్‌వర్క్ నిర్వహణలో నాటి సీఎం జగన్‌కు ఐటీ సలహాదారుగా పనిచేసిన రాజ్ కెసిరెడ్డి కీలకపాత్ర పోషించారని తేల్చింది. ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి, అప్పటి సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి, సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ నాటి ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేకాధికారి డి.సత్యప్రసాద్‌తో పాటు బాలాజీ అనే వ్యక్తితో కలిసి ఆయన ఇదంతా చేశారని వెల్లడించింది. ప్రభుత్వమే దుకాణాలు నడిపేలా నూతన మద్యం విధానాన్ని రూపొందించే బాధ్యతను నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డే తనకు అప్పగించారని రాజ్ కెసిరెడ్డి తమ విచారణలో చెప్పారని సిట్ పేర్కొంది.

విజయవాడలోని ఏసీబీ కోర్టుకు వచ్చిన రాజ్ కెసిరెడ్డి

ప్రభుత్వానికి మరింత ఆదాయం రావటమే కాక పార్టీ ఫండ్ కింద వైకాపాకు భారీగా నిధులు సమకూరేందుకు వీలుగా ఈ మద్యం విధానం ఉండేలా చూడాలని జగన్ తనకు నిర్దేశించినట్లు రాజ్ కెసిరెడ్డి చెప్పారని స్పష్టం చేసింది. మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు (ఏ1) అయిన రాజ్ కెసిరెడ్డిని సోమవారం సాయంత్రం సిట్ అరెస్టు చేసింది. మంగళవారం మధ్యాహ్నం విజయవాడ మిగతా 2లో

## పహల్గాం ఉగ్రదాడి దిగ్భ్రాంతికి గురిచేసింది



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 22)**

కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ స్పందించారు. ఈ ఉగ్ర ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఇది చాలా బాధకరమైన సంఘటనగా పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా చెర్రీ పోస్ట్ పెట్టారు.

"పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. చాలా బాధించింది. ఇటువంటి సంఘటనలకు మన సమాజంలో చోటు లేదు. ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండించాలి. ఈ కష్ట సమయాన్ని తట్టుకుని నిలబడే మనోస్థైర్యాన్ని, ధైర్యాన్ని దేవుడు బాధిత కుటుంబాలకు ఇవ్వాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను" అని చరణ్ పేర్కొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు అంత్యోదయ కార్డులు అందజేసిన మంత్రి నాదెండ్ల

**పోలవరం ఆర్ అండ్ ఆర్ కాలనీలో మంత్రి నాదెండ్ల పర్యటన**
**నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా**
**నిర్వాసితుల త్యాగాలను కూటమి ప్రభుత్వం మర్చిపోదని స్పష్టీకరణ**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 22)**



పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర మిగతా 2లో

## జమ్మూకశ్మీర్ ఉగ్ర దాడిపై ప్రధాని మోదీ, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందన

**దాడి వెనుక ఉన్న వారిని వదిలి పెట్టేది లేదన్న ప్రధానమంత్రి**
**ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం అచంచలమైనదన్న మోదీ**



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 22)**

దాడికి పాల్పడిన వారు మానవ మృగాలు అన్న ఒమర్ అబ్దుల్లా జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. ఈ దాడిలో దాదాపు 20 మంది మరణించినట్టు తెలుస్తోంది.

పహల్గాం దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపిన ప్రధాని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. దాడి వెనుక ఉన్న వారిని ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టే ప్రసక్తి లేదని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి దుష్ట అజెండా ఎప్పటికీ విజయవంతం కాదని అన్నారు. ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం అచంచలమైనదని, ఇలాంటి దాడుల వల్ల అది మరింత బలపడుతుందని అన్నారు. పర్యాటకులపై దాడి ఘటన తీవ్రంగా బాధించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని అన్నారు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఘటన గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించానని, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళుతున్నట్లు తెలిపారు.

## వైకాపా ప్రభుత్వ పెద్దల చేతిలో పావులై.. 'కాదంబరీ జెత్వానీపై అక్రమ కేసు'

**ప్రముఖ పారిశ్రామికవేత్తను అత్యాచారం కేసు నుంచి కాపాడేందుకే..**
**అప్పటి 'ముఖ్య'నేత ఆజ్ఞలతోనే కుట్ర**
**ఓ సలహాదారు, ఓ ఐఏఎస్ అధికారి, పీఎస్‌ఆర్ సూత్రధారులు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 22)**

ఈనాడు, అమరావతి: గత వైకాపా ప్రభుత్వ పెద్దల నీచత్వానికి, వారితో అంటకాగిన కొందరు పోలీసు అధికారుల నైతిక పతనానికి నిదర్శనమే ముంబయి నటి కాదంబరీ జెత్వానీ, ఆమె తల్లిదండ్రుల అక్రమ అరెస్ట్, 42 రోజుల అక్రమ నిర్బంధం. కాదంబరీ జెత్వానీ పెట్టిన అత్యాచారం కేసు నుంచి తనకు సన్నిహితుడైన ఒక పారిశ్రామికవేత్తను బయటపడేసేందుకు మిగతా 2లో

## టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య... దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్

**ప్రకాశం జిల్లాలో టీడీపీ నేత హత్య**
**కార్యాలయంలోనే వీరయ్య చౌదరిని హత్య చేసిన దుండగులు**
**వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటామన్న నారా లోకేశ్**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 22)**

ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత, పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలోనే వీరయ్య చౌదరిని దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపడం అత్యంత దారుణమని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని నారా లోకేశ్ గుర్తుచేసుకున్నారు. ఇటీవల ముగిసిన యువగళం పాదయాత్రలో వీరయ్య చౌదరి తనతో పాటు అడుగులు వేశారని, పార్టీ కార్యక్రమాల్లో మిగతా 2లో



## నాటి అకృత్యాలకు మాస్టర్ మైండ్..

**నిఘా విభాగాధిపతి హోదాలో పీఎస్‌ఆర్ ఆంజనేయులు అధికార దుర్వినియోగం**
**ప్రతిపక్షాలపై వేధింపులు, అణచివేతలో ప్రధాన పాత్ర**
**ఏపీపీఎస్సీలో అక్రమాలపైనా ఫిర్యాదులు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 22)**



వైకాపా హయాంలో రాష్ట్ర నిఘా విభాగాధిపతిగా అత్యంత కీలక స్థానంలో పనిచేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి పి.సీతారామాంజనేయులు (పీఎస్‌ఆర్ ఆంజనేయులు) ఆ హోదాలో పెద్దఎత్తున అరాచకాలకు పాల్పడ్డారనే విమర్శలున్నాయి. తెదేపా, జనసేన సహా అప్పటి ప్రతిపక్ష పార్టీల్లోని ముఖ్యనాయకులు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు, వైకాపాకు, ముఖ్యంగా నాటి సీఎం జగన్‌కు గిట్టని రాజకీయ ప్రత్యర్థులపై అక్రమ కేసులు బనాయించడం, అరెస్టు చేయడంలో పీఎస్‌ఆర్‌దే ప్రధాన పాత్రన్న ఫిర్యాదులున్నాయి. నాటి ప్రభుత్వ పెద్దలు సాగించిన అణచివేత, వేధింపులు, ప్రతీకార, కక్ష సాధింపు చర్యల వ్యూహరచనలో ఆయనే మాస్టర్ మైండ్‌గా వ్యవహరించారని ఆరోపణలున్నాయి. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం, జైలుకు పంపించడంలోనూ కీలక పాత్రధారనే అభియోగాలున్నాయి. తమ హక్కుల కోసం గొంతెత్తిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలను భయపెట్టి అణచివేశారు. తాడేపల్లి ప్యాలెస్‌కు కళ్లు, చెవుల్లా పనిచేసి, నాటి ప్రభుత్వ పెద్దలతో అంటకాగి, ఐపీఎస్ అనే సంగతిని విస్మరించి, వైకాపా ప్రతినిధిలా వ్యవహరించారన్న అపప్రదను మూటగట్టుకున్నారు. సినీ నటి జెత్వానీపై అక్రమ కేసు వ్యవహారంలో పీఎస్‌ఆర్ అరెస్టైన నేపథ్యంలో.. గత ప్రభుత్వంలో ఆయన సాగించిన అరాచకాలు చర్చనీయాంశమయ్యాయి.

**ఎన్నికల సంఘం కొరడా విసిరిన..**

గత ప్రభుత్వ హయాంలో, సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతల కదలికలు, ఎన్నికల వ్యూహాలను ఎప్పటికప్పుడు వైకాపా నాయకులకు చేరవేయడానికి పీఎస్‌ఆర్ నేతృత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ చేశారన్న ఫిర్యాదులున్నాయి. ఎన్నికల కోడ్ వచ్చాక కూడా వైకాపా సేవలో తరించారనే ఫిర్యాదులతో ఈసీ ఆయన్ను బదిలీ చేసింది. అప్పటి నుంచి వెయిటింగ్‌లోనే ఉన్నారు. తర్వాత జెత్వానీ కేసులో గతేడాది సెప్టెంబరులో సస్పెండయ్యారు. నిఘా విభాగాధిపతిగా ఆయన పూర్తిగా వైకాపా రాజకీయ ప్రయోజనాల కోసమే పనిచేశారనే ఆరోపణలున్నాయి. అంతకుముందు ఏసీబీ డీజీ పోస్టులో ఉంటూ, మిగతా 2లో

## మొదటిపేజీ తరువాయి

# అంతా జగన్ ఆదేశాలతోనే..

ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చి వైద్య పరీక్షలు చేయించారు. ఆయన ఆరోగ్యం బాగానే ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించడంతో మంగళవారం సాయంత్రం ఆయన్ను విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో ఇప్పటి వరకూ తమ దర్యాప్తులో తేలిన అంశాలతో పాటు రాజ్ కెసిరెడ్డి ప్రమేయం తదితర అంశాలను సిట్ రిమాండ్ రిపోర్టులో పొందుపరిచి, న్యాయస్థానానికి సమర్పించింది. ఆయనకు రిమాండు విధించాలని కోరింది. ముడుపుల వసూళ్లకు వీలుగా మద్యం విధానం రూపకల్పనలో జరిగిన కుట్ర, దాని అమలు, ముడుపుల వసూళ్లకు అనుసరించిన విధానం, ఆ ముడుపుల సొమ్మును వైట్‌లోకి మార్చేందుకు ఏయే రూపాల్లోకి, ఎక్కడెక్కడికి ఎలా మళ్లించారు? దీని కోసం డొల్ల కంపెనీల ఏర్పాటు, హవాలా లావాదేవీలు ఎలా నిర్వహించారు? ప్రభుత్వ ఖజానాకు ఎలా నష్టం కలిగించారు? అందులో ఎవరెవరి పాత్ర ఏంటి? తదితర అంశాలన్నింటినీ రిమాండు రిపోర్టులో పేర్కొంది. ప్రధానాంశాలివీ.

**నెలకు రూ.50-60 కోట్లు ముడుపులు వస్తాయని లెక్కలు**

వైకాపా అధికారంలోకి వచ్చాక ప్రభుత్వమే దుకాణాలు నిర్వహించేలా నూతన మద్యం విధానాన్ని తీసుకొస్తూ 2019 ఆగస్టు 16న ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. తర్వాత వైకాపా పెద్దలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న ఐఆర్‌టీఎస్ అధికారి వాసుదేవరెడ్డిని డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి ఏపీఎస్‌బీసీఎల్ ఎండీగా, బెవరేజెస్ అండ్ డిస్టిలరీస్ కమిషనర్‌గా కీలక బాధ్యతల్ని అప్పగించారు. తద్వారా కొనుగోలు, విక్రయాల్లోనే కాకుండా డిస్టిలరీలు, లేబుల్ రిజిస్ట్రేషన్ సహా మొత్తం అన్నీ తమ నియంత్రణలో పెట్టుకున్నారు.

# పోలవరం నిర్వాసితులకు అంత్యోదయ కార్డులు అందజేసిన మంత్రి నాదెండ్ల

పౌరసరఫరాల శాఖ మంత్రి, ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం రెడ్డి గణపవరంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అంత్యోదయ అన్న యోజన కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ భూములు త్యాగంచేసిన 35 వేల మంది నిర్వాసితుల త్యాగాలను తమ ప్రభుత్వం ఎప్పటికీ మరచిపోదని, వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. నిర్వాసితులకు ఆహార భద్రతాకీ అంత్యోదయ అన్నా యోజన కార్డులు అందజేసి వారికి ప్రతినెలా 35 కేజీల బియ్యన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు.నిర్వాసితుల కుటుంబాలలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ఇందుకోసం ప్రత్యేక సర్వేని నిర్వహిస్తామన్నారు. పునరావాస కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యా, వైద్యం తదితర మౌలిక సదుపాయాలను ఆరు నెలలులోగా కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

**గిరిజనులతో మంత్రి నాదెండ్ల ఆటా పాటా...**

బర్రింకలపాడులో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ కి గిరిజన ప్రజలు గిరిజన సాంప్రదాయ నృత్యాలు, సంగీతాలతో స్వాగతం పలికారు. వారి నాట్యానికి ముగ్దుడైన మంత్రి వారి వద్ద ఉన్న కొమ్ములు ధరించి వారితో కలిసి నృత్యం చేశారు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తదితరులు కూడా గిరిజనుల ఆనందంలో పాలుపంచుకున్నారు.

# నాటి అకృత్యాలకు మాస్టర్ మైండ్..

నాటి తెదేపా ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర తదితరులను కేసులతో వేధించారు. తెరపై ఎక్కడా కనిపించకుండా ప్రతిపక్ష నాయకుల్లో ఎవరిని, ఎక్కడ దెబ్బతీయాలో వ్యూహరచన చేసి, వైకాపా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై సామదానభేద దండోపాయాలు ప్రయోగించారు.

ఏపీపీఎస్సీలో అక్రమాలపైనా విచారణ?

తెదేపా హయాంలో ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమితులైన ఉదయ్‌భాస్కర్.. వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ పోస్టు నుంచి తప్పుకొన్నారు. ఆయన పదవిలోంచి వైదొలిగేలా పీఎస్‌ఆర్ తీవ్రంగా వేధించారనే విమర్శలున్నాయి. ఆంజనేయులు ఏపీపీఎస్సీ కార్యదర్శిగా, గౌతమ్ సవాంగ్ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో గ్రూపు-1 ఉద్యోగాల అమ్మకాల్లో రూ.150-200 కోట్ల మేర అవినీతి జరిగిందని అప్పట్లో చంద్రబాబు ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్‌లో రూపొందిన జాబితా మేరకు గ్రూపు-1 అభ్యర్థులు ఎంపికయ్యేలా మూల్యాంకన చేశారని సోదాహరణంగా చెప్పారు. తెదేపా అధికారంలోకి వచ్చాక వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ కేసు సీబీఐకి అప్పగించాలని అప్పట్లో డిమాండు చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో పీఎస్‌ఆర్ హయాంలో ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై పోలీసు శాఖ దృష్టి సారించింది. దీనిపైనా కేసు పెట్టే అవకాశముంది.

**ఉద్యోగ సంఘాలపై అణచివేత**

ఉద్యోగుల పీఎఫ్ సొమ్మును వైకాపా ప్రభుత్వం ఇష్టానుసారంగా డ్రా చేస్తోందని, సకాలంలో వేతనాలివ్వట్లేదంటూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ అప్పట్లో గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో ఆంజనేయులు ఆయనపై కక్ష కట్టారు. సూర్యనారాయణపై అక్రమ కేసు బనాయించి, ఆయనతో పాటు కుటుంబాన్నీ తీవ్రంగా వేధించారు. సుప్రీంకోర్టులో బెయిల్ పొందేవరకూ ఆయన అజ్ఞాతంలో గడిపారు. 'నాకు బెయిల్ లభించాక, అప్పటి విజయవాడ డీసీపీ విశాల్ గున్నీ నన్ను పటమట పోలీసుస్టేషన్‌కు పిలిపించారు. పీఎస్‌ఆర్‌తో వీడియో కాన్ఫెరెన్స్‌లో మాట్లాడించారు. చంద్రబాబు వద్దకు వెళ్తే నిన్ను కన్పించకుండా చేస్తానంటూ నాడు పీఎస్‌ఆర్ బెదిరించార'ని సూర్యనారాయణ పలుమార్లు వాపోయారు. ఈ మేరకు సీఐడీకి ఫిర్యాదు చేయగా, దానిపైనా విచారణ కొనసాగుతోంది.

**సస్పెన్షన్‌లో ఉన్నా, వైకాపా సేవలోనే**

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా ఆంజనేయులు తీరు మారలేదు. సస్పెన్షన్‌కు గురయ్యాక హైదరాబాద్‌లో ఉంటూ వైకాపా సేవలో తరిస్తున్నారని ఫిర్యాదులున్నాయి. జగన్ పాలనలో జరిగిన కుంభకోణాలు, అక్రమాలు, అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపిస్తుంటే దర్యాప్తునకు ఆటంకం కలిగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఆయా కేసుల్లో నిందితులు, అనుమానితులుగా ఉన్న అధికారులు, వైకాపా నేతలకు పోలీసులు నోటీసులిస్తే ఎలా స్పందించాలి? విచారణ నుంచి ఎలా తప్పించుకోవాలి? పరారీలో ఉన్నప్పుడు ఆచూకీ దొరక్కుండా ఏం చేయాలో దిశానిర్దేశం చేస్తున్నారనే ఫిర్యాదులున్నాయి. మద్యం కుంభకోణం కేసు నిందితుడు రాజ్ కెసిరెడ్డిని అజ్ఞాతంలోకి పంపించడంలోనూ పీఎస్‌ఆరే కీలకంగా వ్యవహరించారని సిట్ గుర్తించింది.

# వైకాపా ప్రభుత్వ పెద్దల చేతిలో పావులై.. 'కాదంబరీ జెత్వానీపై అక్రమ కేసు'

అప్పటి 'ముఖ్య'నేత ఈ కుట్రకు తెర తీసినట్టు ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వంలో సకల శాఖల మంత్రిగా చలామణి అయిన ఓ సలహాదారు, ఐదేళ్లపాటు సీఎంఓలో చక్రం తిప్పిన ఓ ఐఏఎస్ అధికారి, మంగళవారం అరెస్టయిన ఇంటెలిజెన్స్ విభాగం పూర్వ డీజీ పీఎస్‌ఆర్ ఆంజనేయులు ఈ కుట్రకు సూత్రధారులన్నది ప్రధాన అభియోగం.వైకాపా నాయకుడు కుక్కల విద్యాసాగర్, సస్పెన్షన్‌లో ఉన్న ఐపీఎస్ అధికారులు కాంతిరాణా తాతా, విశాల్ గున్ని, ఇతర పోలీసు అధికారులు, ఒంగోలుకు చెందిన ఒక న్యాయవాది ఆ కుట్రలో పాత్రధారులుగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. పోలీసు అధికారులు ఎలా ఉండకూడదో, ప్రభుత్వ పెద్దల ప్రాపకంతో మంచి పోస్టులు పొందేందుకు ఐపీఎస్ వంటి అత్యున్నత సర్వీసులో ఉన్న అధికారులు నీచమైన పనులు చేస్తే ఎలా పతనమవుతారో యువ ఐపీఎస్ అధికారులకు ఒక పాఠంగా బోధించదగ్గ కేసు ఇది! బాధితురాలి ఫిర్యాదు, ఇప్పటి వరకు పోలీసులు, సీఐడీ విచారణలో వెల్లడైన అంశాలు, నిందితుడు విశాల్ గున్ని తన వాంగ్మూలంలో చెప్పిన వివరాల ప్రకారం.. జెత్వానీ కేసు పరిణామ క్రమం ఇదీ!

# టీడీపీ నేత వీరయ్య చౌదరి హత్య... దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్

ఎంతో చురుకుగా, క్రియాశీలకంగా పాల్గొనేవారని ఆయన తెలిపారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇంతటి క్రియాశీల నేతను దారుణంగా హత్య చేయడం పట్ల లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘాతుకానికి పాల్పడిన హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించినట్లు నారా లోకేశ్ వెల్లడించారు. దోషులను తక్షణమే గుర్తించి, చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కష్టకాలంలో వీరయ్య చౌదరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని లోకేశ్ భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# జేసీ మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ పోస్టర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

జేసీ మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కందుకూర్లో స్థాపించిన ఎనిమిది నెలలకే 70 మందికి పైగా ఉద్యోగాలు సాధించిన ఇన్స్టిట్యూట్ రెండవ బ్రాంచ్ ఒంగోలులో ప్రారంభించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు చేతుల మీదుగా దామచర్ల నివాసంలో ఇన్స్టిట్యూట్ కి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. దామచర్ల మాట్లాడుతూ ఇక్కడ కూడా ఉద్యోగాలు కల్పించాలని చెప్తూ ఇన్స్టిట్యూట్ ఒంగోలులో ప్రారంభించినందుకు యాజమాన్యాన్ని అభినందించడం జరిగింది. ఇన్స్టిట్యూట్ చైర్మన్ చిన్న మాట్లాడుతూ మెడికల్ కోడింగ్ ఈక్వల్ టు సాఫ్ట్వేర్ అని, అతి తక్కువ ఫీజు తో 100% ప్లేస్మెంట్స్ కూడా కల్పిస్తున్న ఇన్స్టిట్యూట్ ఇది అని సీపీసీ, సీసీఎస్, సర్టిఫికేషన్ ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోమని కోరుతున్నట్లు తెలిపారు. జేసీ మెడికల్ కాలేజీ ఇనిస్ట్యూట్ కర్నూల్ రోడ్ లో ప్రారంభించడం జరిగినది నిర్వాహకులు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటియుసి, సిఐటియు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 22)

కందుకూరు మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఏఐటియుసి సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని మున్సిపాలిటీ పెరిగిన జనాభా ప్రాతిపదికన పారిశుద్ధ కార్మికుల సంఖ్య పెంచాలని పారిశుద్ధ్య కార్మికులకు రావాల్సిన కనీస వసతులను సకాలంలో అందించాలని వారు కోరారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు తక్కువగా ఉన్నందున అన్ని పనులకు వారిని వినియోగిస్తున్నారని దాంతో పారిశుధ్య సమస్య పరిష్కారం కావడంలేదని వారు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులపై పని భారం ఎక్కువ వేయటం వల్ల పారిశుద్ధ్య కార్మికులు సైతం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచి మున్సిపాలిటీలో పేరుకుపోతున్న పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే.అనుషకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్, సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మ, నాయకులు పులి నాగేశ్వరరావు, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నవోదయం 2.0 పై సమావేశం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 22)

ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మార్కాపురంలోని ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో నాటు సారా నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నవోదయం 2.0 పై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కాపురం ఎక్సైజ్ సబ్ డివిజన్ పరిధిలోని మార్కాపురం, కంభం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి ఎక్సైజ్ స్టేషన్లో సీఐలతో నాటు సారా, గాంజా, సుంకం చెల్లించని మద్యం మొదలైన వాటిపై సమీక్ష చేసి నాటు సారా తయారు చేసే వారిపై , గంజాయి అమ్మే వారిపై కఠినమైన చర్యలు తీసుకోని వారిపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు. అలాగే నాటు సారా, గంజాయి కేసుల్లో పదేపదే అరెస్ట్ అయిన వారిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేయాలని తెలిపారు. ఈ మీటింగ్‌లో డిప్యూటీ కమిషనర్ ఒంగోలు హేమంత్ నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ ( ఎన్ఫోర్స్మెంట్ ), ఒంగోలు కె.విజయ, ఎస్టీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్, మంగళగిరి సుధాకర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌కే ఖాజమొద్దీన్,ఒంగోలు, మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, మార్కాపురం ఎక్సైజ్ సబ్ డివిజన్లోని అందరూ సిఐలు, మార్కాపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేదగిరి నరసింహస్వామి దేవస్థానానికి ఫెస్టివల్ కమిటీ

## మే 6 నుండి 16 వరకు

## అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 22)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేదగిరి నరసింహస్వామి ఫెస్టివల్ కమిటీని దేవాదాయ శాఖ అధికారులు నియమించారు. మొత్తం 11 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ఫెస్టివల్ కమిటీ చైర్మన్‌గా నెల్లూరు రూరల్ పొట్టే పాలెం గ్రామానికి చెందిన ఇందుపూరు అచ్యుత్ శంకర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా ముత్యం శెట్టి శీనయ్య , చెరుకూరు సింహాద్రి , పురిని సరస్వతి, బుల్లం శ్రీనివాసులు రెడ్డి, తోండేటి కామాక్షమ్మ, మడపాకుల జయమ్మ, కొత్తకోట కవిత, డబ్బుగుంట కృష్ణయ్య, సంది మురళి యాదవ్, కందుకూరు శ్రావణి తదితరులను నియమించారు. మే నెల ఆరు నుంచి 16 వరకు వేదగిరి నరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగనున్నాయి.

# పొదిలి ఏఎంసి ఛైర్మన్‌ను సత్కరించిన గౌస్‌భాష



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 22)

పొదిలి ఏఎంసి ఛైర్మన్‌గా నియమితులైన డాక్టర్ సయ్యద్ ఇమాంసా ను మంగళవారం తన కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.



# పెండ్లి కుమారుడుని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 22)

వలేటివారిపాలెం మండలం కలవళ్ల గ్రామంలో మన్నం అయ్యప్ప నాయుడు కుమారుడు రాజేంద్రనాయుడు వివాహం సందర్భంగా ఇంటి వద్ద జరిగిన నలుగు కార్యక్రమానికి హాజరై పెండ్లి కుమారుడిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మోదేపల్లి నారాయణ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు 2025 కరపత్రాల విడుదల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 22)

భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో ఈరోజు వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు-2025 కు సంబంధించి కరపత్రాలను బిజెపి జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ బిల్లు ద్వారా ముస్లిం సమాజానికి లాభాలు చేకూరనున్నాయని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ మోర్చా కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటిలోని ముస్లిం మహిళలకు, యువతకు ఈ సవరణ బిల్లు ద్వారా వచ్చే ప్రయోజనాలు తెలియజేయాలని సూచించారు. అలాగే, కొన్ని రాజకీయ పార్టీలు ముస్లిం సమాజాన్ని తమ స్వార్థ రాజకీయ అవసరాల కోసం ఉపయోగించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఈ బిల్లుతో ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందనే అపోహలను ప్రజల్లోనుండి తొలగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేశ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మొగరాల సురేష్, ముస్లిం మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ లాల్ ఖాజా మస్తాన్, హిదాయతుల్లా, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు ముక్కు రాధాకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని, జిల్లా కార్యదర్శి పరశురాం, రామలింగాపురం మండల అధ్యక్షులు మదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# ఇంచార్జ్ కమిషనర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 22)

నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ గా ఉన్న వై.ఓ. నందన్ కు పూర్తి అదనపు బాధ్యతలు కమిషనర్‌గా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్ మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదుపరి చర్యలను తీసుకోవాలని సూచించారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 23.04.24
బుధవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## గుండెపోటుకు గురైన మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

సంతనూతలపాడు నియోజకవర్గ నాయకుడు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య సంఘటన తెలుసుకున్న వెంటనే తన మేనమామ, మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు హుటాహుటిన ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. అనంతరం మేనల్లుడు వీరయ్య చౌదరి భౌతిక ఖాయం పై పడి కన్నీరుమున్నీరుగా విలపించారు. (తరువాయి 4లో...)

# అనీమియా (రక్తహీనత) లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

అనీమియా (రక్తహీనత) లేని జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలు (పోషణ్ పక్వాడా ) ముగింపు సందర్భంగా మంగళవారం ఉదయం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీ లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఐసిడిఎస్ పిడి హేన సుజన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, డిఆర్ డిఎ, మెప్మా పిడీలు నారాయణ, శ్రీహరి, ఐసిడిఎస్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి మిని స్టేడియం వరకు సాగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ బాల్యం చాలా విలువైందని, పుట్టిన ప్రతి బిడ్డ ఆరోగ్యంగా జీవించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఆరోగ్యమైన జీవితాన్ని పిల్లలకు అందించే లక్ష్యంతో జిల్లాల్లో శిశు, మాతృ మరణాలు తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రకాశం జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా వున్నాయని, బాల్య వివాహాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. వీటన్నింటిని సమీకృతం చేసి రోజుకొక అంశతో ఈ నెల 8 తేదీ నుండి 22వ తేదీ వరకు పౌష్టికాహార పక్షోత్సవాలు (పోషణ్ పక్వాడా) ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. బిడ్డ పుట్టిన తరువాత మొదటి 1000 రోజులు చాలా విలువైందని, ఆ రోజుల్లో పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించడం, పిల్లల్లో మనో వికాసం పెంపొందించేలా శిక్షణ ఇవ్వడం, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో అనీమియా (రక్తహీనత) లేకుండా చేయడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అందుకు గాను ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖ మరియు విద్యా శాఖలు కీలక పాత్ర పోషిస్తూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల్లో మనో వికాసం పెంపొందించేలా కలెక్టరేట్‌లో జిల్లా బాలల వనరుల కేంద్రాన్ని, చంటి బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో అనీమియా (రక్తహీనత) లేకుండా చేయడానికి తీసుకోవాల్సిన పోష్టికాహారంపై అవగాహన కల్పించేలా (తరువాయి 4లో...)

# పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం ఉదయం ఒంగోలులోని పొగాకు వేలం కేంద్రాన్ని మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోళ్ల గురించి బోర్డు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులు, ధరల గురించి రైతులు, రైతు సంఘ నాయకులతో మాట్లడారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విలేకరులతో మాట్లాడుతూ, ఎక్కువగా నో బిడ్లు వస్తున్నాయని దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కర్నాటకలో పొగాకు కొనుగోళ్లు ముగిశాయని ఈ నేపథ్యంలో ఇక్కడ కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. లో గ్రేడ్ ఎక్కువగా తిరస్కరణకు గురవుతున్నాయని ఈ 4

# ఒంగోలులో హత్య జరిగిన ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**హత్య ఘటనపై ఆరా...**
**కేసును త్వరితగతిన ఛేదించటానికి కీలక సూచనలు**
**రంగంలోకి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, సాంకేతిక పరిజ్ఞానం**
**హత్య కేసును చేధించేందుకు ప్రత్యేక పోలీసు టీంల ఏర్పాటు**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

ఒంగోలులోని పద్మ టవర్స్ దగ్గర మంగళవారం రాత్రి హత్య జరిగిన నేర స్థలానికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ స్వయంగా వెళ్లి, నేర స్థలమును క్షుణ్ణంగా పరిశీలించి, ఆ చుట్టుపక్కల ప్రాంతాలను తనిఖీ చేసి, అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. ముప్పవరపు వీరయ్య చౌదరిని తన ఆఫీసులో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. ఈ హత్య ఎలా జరిగింది, తదితర వివరాల పై ఆరా తీశారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లచే ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయించారు. ఘటనా స్థలంలో ఉన్న అన్ని ఆధారాలను జాగ్రత్తగా సేకరించి భద్రపరచాలన్నారు. తీవ్రమైన కేసుల్లో గుర్తుంచుకోవలసిన విషయాలు, దర్యాప్తుకు అవసరమైన పలు సలహాలు, సూచనలు అధికారులకు ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ హత్య జరిగిన వెంటనే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దింపామని, 4 వ్యవహోరల ఆర్థికంగా వివాదాలు కారణంగా ఆయనపై హత్య జరిగినట్లు భావిస్తున్నారు. ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. అపార్టుమెంట్‌లో ఉన్నవారిని ప్రశ్నిస్తున్నారు.







# ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి దారుణ హత్య

**తన కార్యాలయంలో నలుగురు ముసుగులు వేసుకొచ్చి కత్తులతో దాడి**
**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్**
**కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రులు గొట్టిపాటి, డోలా,**
**ఎమ్మెల్యేలు దామచర్ల, బి ఎన్ విజయ్‌కుమార్, ఉగ్ర నరసింహారెడ్డి, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య**



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఏప్రిల్ 22)

ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన టీడీపీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి దారుణ హత్యకు గురయ్యారు. తన కార్యాలయంలో ఉన్న ఆయన పై ముసుగులతో వచ్చిన నలుగురు దుండగులు అతి కిరాతకంగా దాడి చేశారు. జిల్లా కేంద్రం ఒంగోలులో మినీ బైపాస్‌లోని ఓ అపార్టుమెంట్‌లో గల తన కార్యాలయంలో ఉన్న సమయంలో సాయంత్రం సుమారు 7.30 గంటల సమయంలో నలుగురు వ్యక్తులు వచ్చి కత్తులతో దాడి చేశారు. ముసుగులు వేసుకొని వచ్చి ఆయన పై కత్తులతో దారుణంగా పొడవడంతో రక్తపు మడుగులో పడిపోయారు. వెంటనే తేరుకున్న తన కార్యాలయంలో ఉన్న సిబ్బంది హుటాహుటిన వీరయ్య చౌదరిని ఓ ప్రైయివేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. వీరయ్య ఒంటి పై 30 కత్తిపోట్లు ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు తెలిసింది. వీరయ్య చౌదరి తెలుగుదేశం పార్టీలో కీలకమైన వ్యక్తి. సంతనూతలపాడు నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాలు చూసుకునేవారు. మద్యం వ్యాపారంలో కూడా వీరయ్య చౌదరి ఉన్నారు. జిల్లాలో పలు చోట్ల మద్యం దుకాణాలు నిర్వహణలో సిండికేట్‌గా ఈయన వ్యవహరిస్తున్నారనే ప్రచారం ఉంది. ఈ మద్యం సిండికేట్ వ్యవహారాలతో పాటు రియల్ ఎస్టేట్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయకుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మంత్రులు డోల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఏపి మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఎస్పీ ఏ ఆర్ దామోదర్ హటాహుటిన వెళ్లి వీరయ్య చౌదరి మృతదేహాన్ని సందర్శించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఒంగోలు నగరం నడిబొడ్డులో హత్య సంఘటన పట్టణవాసులకు దిగ్భ్రాంతిని కలిగించింది.

**వీరయ్య చౌదరి మృతి కలచివేసింది**

సంతనూతలపాడు నియోజకవర్గ నాయకుడు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య సంఘటన తమను తీవ్రంగా కలచివేసిందని మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, బి ఎన్ విజయ్‌కుమార్, ఏపి మారటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఇతర నాయకులు అన్నారు. అందరితో ఆప్యాయంగా పలుకరిస్తూ ఎప్పుడూ నవ్వుతూ ఉంటే వీరయ్య చౌదరి ని హత్య చేసిన హంతకులను వదిలే ప్రసక్తే లేదని వారు తెలిపారు. ఈ పాటికే జిల్లా ఎస్పీతో వీరయ్య హత్య కేసు విషయం పై మాట్లాడామన్నారు. త్వరలోనే నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రత్యేక టీమ్‌లతో దర్యాప్తు చేస్తున్నారన్నారు. (తరువాయి 4లో...)

# అనీమియా (రక్తహీనత) లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి









రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. వీటిని మారుమూల గ్రామాల్లో, గిరిజన, చెంచు గ్రామాల్లో పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు రోజుకొక అంశాన్ని తీసుకొని పౌష్టికాహార పక్షోత్సవాలు (పోషణ్ పఖ్వాడా) ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా తల్లిపాలు పై అవగాహన మరియు కౌన్సెలింగ్ ఇవ్వడం, సెక్రటేరియట్ స్థాయి విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ డే నిర్వహించడం జరిగిందన్నారు. మొదటి 1000 రోజుల (గర్భస్త దశ నుండి 2 సంవత్సరాల వరకు బిడ్డ సంరక్షణపై శ్రద్ధ వహించుట, గర్భధారణ సమయంలో బరువు పెరిగేలా చూసుకోవడం, గర్భిణీ తల్లికి హిమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరచడం, గర్భిణీ తల్లి ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడం, తల్లి



మరియు బిడ్డను కాపాడటానికి కుటుంబం మరియు సమాజం నుండి మద్దతును నిర్ధారించడం, మెరుగైన పోషకాహారం మరియు సకాలంలో టీకాలు వేయడం, తల్లి మరియు శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, శిశువు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహార పద్ధతులపై తల్లి మరియు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ రోజు కలెక్టరేట్ లో చంటి బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని ఏర్పాటుచేసుకోవడం జరిగిందన్నారు. అనీమియా (రక్తహీనత) లేని జిల్లాగా ప్రకాశం జిల్లాను తీర్చి దిద్దేందుకు అందరి సహకారంతో కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తొలుత మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చంటి బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల వనరుల కేంద్రాన్ని మంత్రి డా. బాల వీరాంజనేయ స్వామి సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను మంత్రి తిలకించారు.

# గుండెపోటుకు గురైన మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబుల

ఈ నేపథ్యంతో ఆయన తీవ్ర అస్వస్థతో గుండెపోటుకు గురయ్యారు. వెంటనే ఆయన కుటుంబ సభ్యులు ఈదర హరిబాబును ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈదర హరిబాబును మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, బి ఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ఏపి మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యలు పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించారు. ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

విషయంలో రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యల తీసుకుంటామన్నారు. నో బిడ్లు, ధరల గురించి కొనుగోలుదారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో కూడా ధరలు లేని పరిస్దితుల్లో తమ ప్రభుత్వం రైతులకు అండగా నిలబడిందన్నారు. ఇప్పుడు కూడా రైతుల నష్టపోకుండా అన్ని విధాల ఆదుకుంటామన్నారు.







# ఒంగోలులో టీడీపీ నేత వీరయ్య చౌదరి దారుణ హత్య





వీరయ్య మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

నాగులుప్పలపాడు మండల నాయకులు, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిథి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఓ ప్రకటనలో తెలిపారు. వీరయ్య హత్యతో తాను షాక్‌కు గురైనట్లు మంత్రి లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలో దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపడం దారుణమన్నారు. యువగళం పాదయాత్రలో తనతో









పాటు అడుగులు వేసిన వీరయ్య చౌదరి పార్టీలో ఎంతో క్రియాశీలకంగా పని చేశారన్నారు. హంతకుల పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించామని తెలిపారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని లోకేష్ తెలిపారు.

# ఒంగోలులో హత్య జరిగిన ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్





సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించటం, ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టామని, దర్యాప్తు ప్రగతిపై ఎప్పుడికప్పుడు సమీక్షించటం, ఈ కేసును వీలైనంత త్వరగా చేథించడమే లక్ష్యమని తెలియజేశారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు టౌన్ సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు. ఈ వార్తను మొయిన్ బ్యానర్ ఐటమ్‌గా బాగా హైలెట్‌గా ప్రచురించాలి. హాఫ్ పేజీ బ్యానర్ ఐటమ్‌గా ప్రచురించాలి.

# బీజేపీని పటిష్టం చేయాలి

**బిజెపి మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు**





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 22)**

భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ క్రియాశీలక కార్యకర్తల సమావేశం మార్కాపురం దోర్నాల బస్టాండ్ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ క్రియాశీలక నాయకులు బీజేపీని గ్రామస్థాయి బూత్ స్థాయిలో పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నాటికి స్థానిక సంస్థల్లో బిజెపి ప్రజా ప్రతినిధులు ఉండేటట్లుగా అందరము కలిసికట్టుగా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్ సరోజిని కిసాన్ మార్చా జిల్లా అధ్యక్షులు బి కృష్ణ, ముస్లిం మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా, అసెంబ్లీ కో కన్వీనర్ డి చంద్రశేఖర్ ,జిల్లా కార్యదర్శి ఎం చిన్నయ్య ,ఎస్ ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు పిఆంజనేయులు, డాక్టర్ ఎన్ కిరన్ ,రామకృష్ణ ,వెంకటేశ్వర్లు ,ప్రసాదు ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి ,మీరావలి పి.కామేశ్వరరావు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్స్ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలి

**ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

**ముగ్గురు కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేత**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)**

వివిధ కారణాల వలన కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయ్యి శిక్షణకు వెళ్లకుండా ఆగిపోయిన మల్ల రాము(సివిల్), పందానబోయిన వెంకటేశ్వర్లు (సివిల్), షైక్ యస్దాని (ఎఆర్) అనే ముగ్గురు కానిస్టేబుల్స్ 24.04.2024న డిటిసి, విజయనగరంకు ట్రైనింగ్ నిమిత్తం వెళ్లి విజయవంతంగా 9 నెలలు శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు వచ్చి రిపోర్ట్ చేసుకొన్న కానిస్టేబుల్ లకు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అపాయింట్మెంట్ ఆర్డర్‌ను వారికి అందజేశారు. శిక్షణలో అవుట్ డోర్ లో మంచి ప్రతిభ కనబరిచిన షైక్ యస్దానిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరడం ఒక గొప్ప అవకాశమని, ప్రజల యొక్క భద్రతను కాపాడటం, శాంతిభద్రతలను పరిరక్షించడం మనందరి యొక్క ముఖ్య కర్తవ్యమని, ప్రజలకు మంచి సేవలు అందించాలని, విధులను నిజాయితీగా, అంకితభావంతో నిర్వర్తించాలన్నారు. చట్టాన్ని గౌరవించాలని, ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ నేరాల నియంత్రణలో మీ వంతు పాత్ర పోషించాలని, సీనియర్ అధికారుల సూచనలను తప్పకుండా పాటించాలని , మీ సహచరులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కానిస్టేబుల్ విధుల్లో చేరిన తర్వాత ఎదురయ్యే సవాళ్ల గురించి, వాటిని ఎలా అధిగమించాలనే దాని గురించి ఎస్పీ వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో రామ్మోహన్ రావు, డిపిఓ క్లర్క్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి




## మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి కార్మిక వర్గానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

సిఐటియు ప్రకాశం జిల్లా విస్తృత సమావేశం ఒంగోలు సిఐటియు ఆఫీసు నందు జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షతన సమావేశం జరిగింది . ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరావు పాల్గొని ప్రసంగించారు. అమల్లో భాగమే లేబర్ కోర్సును కార్మిక వర్గం పై రుద్దడం పెట్టుబడిదారులు అత్యంత లాభాలు అర్జించి , ట్రోనీ క్యాపిటలిజం అమల్లో ఉంది. అత్యధిక లాభాలు గడించడానికి ఇప్పుడు ఉన్న కార్మిక చట్టాలు ఏదో మేరకు ఆటంకంగా ఉన్నాయి. అందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం వాటిని మార్చి లేబర్ కోడ్స తెచ్చింది ఈ కోర్సులు తెచ్చే ముందు కార్మిక చట్టాలపై బిజెపి ప్రభుత్వం పెద్ద ప్రచారం చేసింది. పాత కార్మిక చట్టాలని పాత చింతకాయ పచ్చడి మారిన పరిస్థితులకు అనుగుణంగా లేవు బ్రిటిష్ కాలం నాటి చట్టాల లోపాలను తొలగించి యావత్తు కార్మిక వర్గానికి ఉపయోగపడే లేబర్ కోడ్స్ తెస్తామని జాతీయ మీడియాలో బిజెపి బడాయి గురించి చెప్పింది. 29 కార్మిక చట్టాలను మార్చి 2019లో వేతనాల కోడ్ను 2020లో పారిశ్రామిక సంబంధాలు సామాజిక భద్రత కోడ్ను వత్తి భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ను అనే మూడు కోడ్స్ తెచ్చింది. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే 29 కార్మిక చట్టాలు రద్దు అవుతాయి పాలకవర్గంలోని బిజెపి బడా కార్పొరేట్లు అంబానీ అదాలకు దాసోహం అంటుంది. వారికి అనుకూలంగానే లేబర్ కోర్సులు తెచ్చింది యావత్ కార్మిక చట్టాలను సారాన్ని పిండి సారం లేని లేబర్ కోడ్స్ పిప్పిని మన ముందుంది కేంద్ర బీజేపీ ప్రభుత్వం గత పార్లమెంట్లో తమకున్న గ్రూప్ మెజారిటీతో లేబర్ కోడ్స్ఆమోదముద్రం పొందింది పార్లమెంటు బయట కార్మిక వర్గం ప్రతి సంవత్సరం ,పోరాటం సాగిస్తుంది భారీ పోరాటాలు సాగుతూనే ఉన్నాయి ఫలితంగా ఇప్పటివరకు కేంద్రం వెనక్కు తగ్గవలసి వచ్చింది ఇది కార్మిక వర్గ విజయం కానీ నేడు మరల బిజెపి ప్రభుత్వం తమ ప్రయత్నాలు చేసింది లేబర్ కోడ్స్ అమలు చేయడానికి రాష్ట్రాల్లో అధికారులకు ట్రైనింగ్ ఇస్తుంది. 2025లో ఏ రోజే అమలు చేయడానికి రంగం సిద్ధం చేస్తుంది . దీని అడ్డుకోవడానికి కార్మిక వర్గాన్ని నిర్వేదిక పోరాటం సిద్ధం చేయాలి వ్యతిరేకంగా జరిగే సమస్యల ఐక్య పోరాటాల్లో ఈ కార్మికులకు పాల్గొనాలని చెప్పి సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ కార్మిక వర్గాన్ని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు పి కల్పన, ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, నగర కార్యదర్శి టి మహేష్ పాల్గొన్నారు.

## అనుమానితులను తనిఖీ చేసిన పోలీసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

ఆంధ్రప్రదేశ్ రైల్వే డీఐజీ సత్య ఏసు బాబు ఉత్తర్వుల మేరకు గుంతకల్లు రైల్వే జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు, డీఎస్ఆర్పీ నెల్లూరు జి మురళీధర్ పర్యవేక్షణలో గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ షేక్ మౌలా షరీఫ్ , జీఆర్పీ ఒంగోలు సబ్ ఇన్స్పెక్టర్ కె మధుసూదన్‌రావు, వారి సిబ్బంది మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా అనుమానితులను తనిఖీలు నిర్వహించారు. ఇప్పటివరకు సుమారు 800 వరకు అనుమానితులను డివైస్ ద్వారా తనిఖీ చేశారు. ఈ విధంగా తనిఖీలు చేయడం వలన వేసవిలో జరిగే నేరాలను నియంత్రించవచ్చని జిఆర్పి ఇన్స్పెక్టర్ షేక్ మౌలా షరీఫ్ పేర్కొన్నారు.

## కూలీలకు బిల్లులు చెల్లించాలి
## జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, హనుమంతులపాడు, ఏప్రిల్ 22)

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేసినటువంటి కూలీలకు 10 వారాలుగా పెండింగ్ బిల్లులు చెల్లించలేదని వెంటనే బిల్లులు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండలం రెడ్డి గారి పల్లి గ్రామ వ్యవసాయ కూలీలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ పని ప్రదేశంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు ఉపాధి హామీ చట్టం పారు బకాయి 25 కోట్లు చెల్లించాల్సి ఉందని ఈ మొత్తం గ్రామీణ ప్రాంతంలో ఉపాధి చట్టంలో పనిచేసినటువంటి కూలీలకు ఆరువారాల నుండి పది వారాల వరకు బిల్లులు ఆగిపోయినాయి అని తెలిపారు పనిచేసిన వారం చివరి రోజులో బిల్లు చెల్లించాలని చట్టం చెబుతుంటే ఆ చట్టాన్ని నీరు కార్చి బకాయిలు పేరుకుపోయేలాగా పాలక వర్గాలు చేయటం అత్యంత దారుణమైన విషయమన్నారు పార్లమెంటులో చేసిన చట్టం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత నుండి తప్పుకుంటుందన్నారు ఉపాధి చట్టానికి ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోతలు పెడుతూ సక్రమంగా నిధులు కేటాయించకుండా కూలీల నోట్లో మట్టి కొట్టే కార్యచరణకు సిద్ధపడుతుందన్నారు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని ప్రకృతి సహకరించడం లేదని నీటిపారుదల కింద ప్రాజెక్టు పరిధిలో లేని పశ్చిమ ప్రకాశం ఉపాధి పని తప్ప వేరే పనులు లేవన్నారు ఉపాధి పని సక్రమంగా అమలు చేయకపోతే కూలీలు బస్సులు ఉండాల్సి వస్తుందని తెలిపారు పనిచేసిన కూలీలకు వెంటనే బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ చేయాలని విజ్ఞప్తి చేశారు పని ప్రదేశాలలో మౌలిక వసతులు పనిముట్లు భీమా సౌకర్యం లాంటివి కల్పించి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు గతంలో ఇస్తున్నటువంటి తట్ట బుట్ట గడ్డపార చెలక పారా బాడుగలు రవాణా చార్జీలు నీటి చార్జీలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు మెట్లు కోటపాటి మోహన్‌రెడ్డి, గాదె వెంకటరామయ్య, గుమ్మా నాగరాజు, గాయం తిరుపతిరెడ్డి ,రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో పాఠశాలలు బలోపేతం
### ఎంఈవో 2 శ్రీనివాసులు







(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 22)

పాఠశాలల బలోపేతానికి దాతలు సహకారం కీలకమని ఎంఈవో-2 శ్రీనివాసులు అన్నారు.స్థానిక నాయక్ వీధి ఉర్దూ పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు బాషా, మై జీవన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాజిద్,ఎన్ఆర్ఐ రఫీ,కోఆప్షన్ సభ్యుడు సలీం, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్,పూర్వ చైర్మన్ రుక్సాన, కాసింపీరాను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. దాతలు మాట్లాడుతూ పాఠశాల అవసరాలను గుర్తుచేస్తూ, నిరంతరం పాఠశాల పురోభివృద్ధికి ఎనలేని కృషిచేసిన ప్రధానోపాధ్యా యురాలు సహేరాబేగం సేవలు అనిర్వచనీయమనీ,ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందడం, వృత్తి పట్ల ఆమె నిబద్ధతకు నిదర్శమని,ఉపాధ్యాయ వృత్తికి ఆమె తలమానికంగా వుంటుందన్నారు. మై జీవన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాజిద్ బాషా పోటీ పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు వెయ్యి నూటా పదహార్లు నగదు బహుమతులను అందించారు.అనంతరం 5వ తరగతి విద్యార్డులు కేకును కట్ చేసి వీడ్కోలు సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంఎస్ కోఆర్డినేటర్ చిన్ని, పద్మావతీదేవి సిఆర్పిలు మురళీమోహన్, బాబూరావు, వై శేఖర్, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, రహమతున్నీసా బేగం, షేక్ పర్వీన్, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మనం భూమిని కాపాడితేనే మన భవిష్యత్ భద్రం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 22)

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల నందు మంగళవారం కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి అధ్యక్షతన




కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. 2025 ప్రపంచ ధరిత్రి దినోత్సవం థీమ్ "మన శక్తి, మన గ్రహం" అని ఈ థీమ్ మన సమాజంలో సూక్ష్మ స్థాయిలో అవగాహన కలిగిస్తూనే మన గ్రహాన్ని పర్యావరణ సమస్యల నుండి రక్షించుకునే బాధ్యతను మనమందరం తీసుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పిలుపునిచ్చారు. భూమి దినోత్సవం రోజున మనందరి బాధ్యత భూమిని కాపాడటమేనని అన్నారు.మానవుడు తన జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలని ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడమే తొలి అడుగని ఇంట్లోనే మొదలుపెట్టి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను అన్వేషించాలని కోరారు. జల వనరులను కలుషితం చేయడం ఎక్కడకక్కడ చెత్త పారవేయడం వంటివి కూడా భూమి స్వభావాన్ని ప్రభావితం చేస్తున్నాయని మనం తీసుకునే ఆహారం, తాగునీరు వంటి ప్రధాన అవసరాలన్నీ ఈ భూమే సమకూరుస్తుందిని అన్నారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ భూమిని కాపాడుకొనే దిశలో వాతావరణ మార్పు, కాలుష్యం నివారణ, అడవుల పెంపకం, జీవవైవిధ్యంపై అవగాహన కలిగించారు. విద్యార్థులు భూమి తల్లికి ఏ స్థాయిలోనైనా ప్రయోజనం చేకూర్చే కార్యకలాపాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం గుడికి శిద్దా సుధీర్‌కుమార్ విరాళం



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 22)

ముండ్లమూరు మండలం కెల్లంపల్లి పంచాయతీ శ్రీనివాసనగర్‌లో రామాలయం గుడికి రూ.30,000 విరాళాన్ని మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు కుమారుడు శిద్ధా సుధీర్ కుమార్ తన దర్శి నియోజకవర్గ ప్రతినిధి మండాది సుబ్బారావు చేతుల మీదుగా గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయం వెంకటేశ్వరరెడ్డి, తాళ్ల ఇంద్రసేనారెడ్డి, నాగసాని రఘుపతిరెడ్డి, కర్ణాటి సాయికుమార్‌రెడ్డి, బొగ్గవరపు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ చేసిన క్విస్ ఎన్‌సీసీ విద్యార్థులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ సీసీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ సీసీ క్యాడెట్లు కళాశాల దగ్గర్లోని కొన్ని ప్రాంతాలను శుభ్రం చేశారు. చెత్తను ఏరేసి, మొక్కలను నాటారు. అనంతరం భూమిని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేసి, అందరికీ అవగామన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ సీసీ క్యాడెట్లను విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు. భూమిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని చెప్పారు. ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ ఇంఛార్జ్ డాక్టర్ వాసుబాబు, ఎన్ సీసీ ఇన్ స్ట్రక్టర్ రమణయ్య, క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యానాదుల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం
### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 22)

యానాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో యానాది సంఘం ప్రతినిధులు మంత్రిని కలిసి యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రిమిటివ్ ట్రైబల్ జాబితాలో తమను చేర్చాలని కోరారు. జనాభా దామాషా ప్రాతిపదికన చట్టసభల్లో యానాది సామాజిక వర్గానికి ప్రాధాన్యతివ్వాలని కోరారు. ఈ మేరకు వారు మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయ స్వామి మాట్లాడుతూ.... యానాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, యానాది సామాజిక వర్గానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. యానాదుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు.

## క్షయ, కుష్ట వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించాలి
### డిటిసిపి శ్రీవాణి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 22)

స్థానిక ప్రాథమిక వైద్యశాలలో మంగళవారం సిబ్బందితో పలు రకాల ఆరోగ్య సమస్యలపై సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా డిటిసిపి శ్రీవాణి పలు ఆరోగ్య అంశాలపై ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఉన్న ఆరోగ్య సిబ్బంది మొదటిగా అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామాలలో క్షయ, కుష్ట ఎయిడ్స్ వ్యాధిగాస్తులను గుర్తించి వారికి తగు పరీక్షలు నిర్వహించి, కావలసిన మందులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కృష్ణ చైతన్య, రవి కిరణ్, దామా వెంకటేశ్వర్లు, మల్లికార్జున ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

### ఇబ్బందులు లేకుండా ప్రజలకు మంచినీరు అందించాలి
### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 22)

కొండపి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. మంగళవారం నాడు తూర్పునాయుడుపాలెం లోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి దృష్ట్యా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీరు అందించాలన్నారు. నియోజకవర్గంలో ఎంత నీరు అవసరం ఉంది, నీటి సరఫరాకు ఏమైనా సమస్యలున్నాయా అని సంబంధిత విషయాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పాడైపోయిన మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# కిల్కారి కాల్ సేవలు, గర్భిణీలు, బాలింతలకు ప్రయోజనం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సమావేశ హాల్ నందు మార్కాపురం డివిజన్, ఆషా నోడల్ ఆఫీసర్స్ మీటింగ్ లో కిల్కారి ప్రోగ్రాం గురించి మంగళవారం శిక్షణ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాం ను గర్భిణీ, బాలింతలకు ప్రవేశం పెట్టటం జరిగింది. ఈ కిల్కారి కాల్ ద్వారా తల్లీ ,బిడల యొక్క ఆరోగ్య సమాచారం అందిచబడుతుందన్నారు. ఈ కిల్కారి కాల్స్ గర్భిణీ 4 వ నెల మొదలుకొని బిడ్డ వన్ ఇయర్ వరుకు వస్తాయి. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వారినికి ఒక సారి గర్భిణీ, బాలింతల యొక్క మొబైల్స్‌కి వస్తాయి . కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 01244451660 , ఈ కాల్ నెంబర్‌ని గర్భిణీలు, బాలింతలు వాళ్ళ మొబైల్ లో సేవ్ చేసుకున్నట్ల అయితే కాల్ వచ్చినపుడు ఎత్తి పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారు. ఒక వెళ్ళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వినవచ్చు. ఈ కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించుకోవాలిని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, కిల్కారి ప్రోగ్రాం స్టేట్ ఆఫీసర్ రాజు, సుగుణమ్మ డి.పి.హెచ్.యన్.ఓ., రాజేశ్వరి డి.సి.యమ్, డి శ్రీనివాసులు జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 22)

ఏలూరు పట్టణంలోని మహాలక్ష్మి గోస్వామి కళ్యాణ మండపంలో మే నెల 11,12 తేదీలల్లో రెండు రోజులపాటు ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు నిర్వహించనున్నారు. శ్రీ శ్రీ కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సంబరాలకు గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో పనిచేస్తున్న ప్రముఖ రాష్ట్ర ఉత్తమ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు ఆహ్వానం అందింది. ఈ బుహత్తరమైన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఈ లేఖలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్యకు పలు ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం పాల్గొనడానికి అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళావేదిక సభ్యులకు పిచ్చయ్య ధన్యవాదాలు తెలిపారు.

# సమస్యల లోగిళ్ళు సంక్షేమ హాస్టళ్లు
# మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పీవీ శేషయ్య

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 22)

సంక్షేమ హాస్టళ్ళు సమస్యల లోగిళ్ళుగా మారాయని ఎస్ఎఫ్ఐ మాజీ విద్యార్థి సంఘం నాయకులు పీవీ శేషయ్య అన్నారు.ఆయన కనిగిరి డివిజన్ నందు ఆరు మండలాల్లో సంక్షేమ విద్యార్థుల స్థితిగతులను అధ్యయనం చేసిన అనంతరం అనేక విషయాలను వెలుగులోకి తెచ్చారు. విద్యార్థులకు రేకుల షెడ్లే ఆవాసాలుగా మారినవి. తగినన్ని మరుగుదొడ్లు , బాత్రూంలు ఉండవు. ఉన్నా అపరిశుభ్రంగా ఉంటాయి. ఇరుకు గదులు, గాలి వెలుతురు ఉండదు. దోమల బెడద నుండి రక్షణ ఉండదు. ఉదాహరణకు బీసీ గర్ల్స్ కాలేజీ హాస్టల్ వాళ్లకు ఇంటి ఓనర్ వేయి అడుగుల బోరు వేసిన నీరు పడలేదు. చివరికి మున్సిపాలిటీ వారు సరఫరా చేసే నీరే దిక్కయింది.ఈ నీటిని అత్యంత పొదుపుగా వాడుకోవాలి, పైగా ఆడపిల్లలు. నియోజకవర్గంలో ఆడపిల్లల సంఖ్య గణనీయంగా ఉన్నా కనీస సౌకర్యాల లేని హాస్టల్లో చేరడానికి విద్యార్థినులు ఇష్టపడడం లేదు. 2019 కరోనాకు ముందు బీసీ గర్ల్స్ కాలేజ్ హాస్టల్ లో 120 మంది ఉన్నారు. ఇక్కడున్న వసతులు, ఇరుకు గదులు, హాస్టల్ వాతావరణం చూసిన తర్వాత తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్లో చేర్చేందుకు ముందుకు రావడం లేదు. అందుకనే ఈనాడు విద్యార్థుల సంఖ్య 64 పడిపోయింది.

**అద్దె భవనాల్లో..**

సిఎస్పురం ఎస్సీ , బీసీ బాయ్స్ , అంబవరం బీసీ బాయ్స్, కనిగిరి బీసీ బాయ్స్ టు, వెలిగండ్ల బీసీ బాయ్స్, కాలేజీ విద్యార్థులకు సంబంధించి కాలేజీ ఎస్సీ బాయ్స్ కనిగిరి శివనగర్ కాలని, కాలేజీ బీసీ గర్ల్స్ కొత్తపేట, కాలేజీ బీసీ బాయ్స్ కొత్తపేట ఇవి ఎటువంటి సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. అలానే ఎస్సీ వెల్ఫేర్ కు సంబంధించిన 12 హాస్టళ్లకు కాను,ఆరు అద్దె భవనాల్లో నడుస్తున్నవి. ఎస్సీ వెల్ఫేర్ కు సంబంధించి కనిగిరి, కంచర్లవారి పల్లి, హెచ్ఎం పాడు, సిఎస్పురం, వెలిగండ్ల పీసీపల్లి ఆరు కొత్త భవనాల నిర్మాణాల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

**వార్డెన్స్ కొరత...**

కనిగిరి బీసీ బాయిస్ మరియు వెలిగండ్ల బీసీ బాయ్స్‌ను ఒకరే నిర్వహిస్తున్నారు. పామూరు బీసీ వన్, బీసీ టు మరియు అంబవరం ఈ మూడు హాస్టలను ఒకరే నిర్వహిస్తున్నారు. ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ మరియు ఆనంద నిలయం ఈ రెండింటిని ఒకరే నిర్వహిస్తున్నారు. అలానే ఎస్సీ వెల్ఫేర్ కు చెందిన ఎస్సీ బాయ్స్ టు కనిగిరి, ఆనంద నిలయం, సిఎస్పురం బాయ్స్, వెలిగండ్ల బాయ్స్ మొత్తం నాలుగు హాస్టల్లో వార్డెన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నవి.

సిబ్బంది కొరత...

హాస్టల్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ప్రతి హాస్టల్లో వంట మనిషి అటెండర్ వాచ్మెన్ ముగ్గురు ఉండాలి. కొన్ని హాస్టల్స్లో ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. ఇది ఎలా సాధ్యం? ఉదాహరణకు బీసీ బాయ్స్ సిఎస్పురం లో వాచ్మెన్ ఒక్కరే ఉన్నారు. బీసీ బాయ్స్ అంబవరంలో అటెండర్ ఒక్కరే ఉన్నారు. పామూరు బీసీ బాయ్స్



వాచ్మెన్ పోస్ట్ ఖాళీగా ఉంది. కనిగిరి బీసీ బాయ్స్, వెలిగండ్ల వాచ్మెన్ పోస్టు ఖాళీగా ఉంది. బీసీ బాయ్స్ టు కనిగిరిలో అటెండర్ ఒక్కరే ఉన్నారు. ఎస్సీ వెల్ఫేర్ కు సంబంధించిన ఎస్సీ బాయ్స్ టు లో వాచ్మెన్ పోస్ట్ ,ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో వంట మనిషి, కామాటీ పోస్టు ఖాళీగా ఉన్నవి.

**ట్యూటర్స్ ఏర్పాటు మొక్కుబడి...**

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల విద్యా బోధనను మెరుగుపరిచేందుకు ట్యూటర్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇంగ్లీషు హిందీ సైన్స్ లెక్కలు నాలుగు సబ్జెక్టులు మాత్రమే బోధించుటకు పర్మిషన్ ఇచ్చారు. కానీ వారికి సబ్జెక్టుకు నెలకు 1500/ మాత్రమే చెల్లిస్తున్నారు. దీని వలన కొన్ని హాస్టల్లో మాత్రమే ట్యూటర్స్ ఉన్నారు. ఎక్కువ హాస్టల్లో బోధించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. దీనిని కనీసం సబ్జెక్టుకు 5వేలకు పెంచాలన్న ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గరే ఆగిపోయాయి. అమలుకు నోచుకోలేదు.

**ధరలు పెరుగుతున్నా..పెరగని మెనూ ఛార్జీలు...**

ప్రస్తుతం మెనూ చార్జీలు ప్రీ మెట్రిక్ విద్యార్థులకు 4వ తరగతి వరకు రూ.1150, అనగా రోజుకు 38 రూపాయలు మాత్రమే. 5 నుండి 10 వరకు రూ.1400, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కాలేజీ విద్యార్థులకు రూ.1600 మాత్రమే చెల్లిస్తున్నారు. అనగా రోజుకు రూ.53 మాత్రమే. ఇవి 2018 నాటి మెనూరేట్లు. ఇవి ఏమాత్రం విద్యార్థుల అవసరాలు తీర్చవు. నూనె, కందిపప్పు, చింతపండు, కోడిగుడ్లు ,కూరగాయలు చికెన్ ధరలు రెట్టింపు అయ్యాయి. నిత్యావసర వస్తువుల ధరలను స్థిరీకరించాలి లేదా పెరిగిన ధరలకనుగుణంగా మెనూ రేట్లు పెంచాలి.

**మెనూ బకాయిలు...**

హాస్టల్ నిర్వహణకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వ నెలవారి చెల్లించడం లేదు. ప్రీ మెట్రిక్ విద్యార్థులకు డిసెంబర్ 2024 వరకు మెనూ బిల్లులు చెల్లించారు.పోస్ట్ మెట్రిక్ వారికి 2024 సెప్టెంబర్ వరకు మాత్రమే చెల్లించారు. అనగా 5 నెలల బిల్లులు బకాయిలు ఉన్నవి. ఏ నెల బిల్లులు ఆ నెలలో చెల్లించకపోతే నిర్వహణ ఎలా సాధ్యం ? మెనూ ఎలా అమలు జరుగుతుంది. ప్రభుత్వమే హాస్టళ్లకు ఉచితంగా గ్యాస్ను సరఫరా చేయాలి. కానీ ఈ సమస్యలు ఏవి ప్రభుత్వానికి పట్టవు.

**విద్యార్థినుల సమస్యలు....**

బీసీ గర్ల్స్ కనిగిరి హాస్టల్ కాలం చెల్లిన భవనంలో నడుస్తున్నది. వర్షానికి భవనం కురుస్తున్నది. కరెంటు వైరింగ్ సరిగా లేదు. విద్యార్థినుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అంటూ నాప్కిన్స్ సరఫరాను ప్రభుత్వమే ప్రవేశపెట్టింది. దీనిని మధ్యలోనే ఆపేశారు. గత నాలుగేళ్లుగా న్యాప్కిన్స్ సరఫరా లేదు. దీనివల్ల తీవ్ర ఇబ్బందులకు వత్తిళ్లకు విద్యార్థినులు గురవుతున్నారు. మోడల్ స్కూల్ నందు మూడు బోర్లు ఉన్న,తగినంతగా నీరు రావడం లేదు. వాడుక నీరు ఏ మాత్రం చాలడం లేదు. రోజువారి అవసరాలకు నీరు చాలక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కనిగిరి ఎస్టీ విద్యార్థుల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కనిగిరి శివనగర్ కాలనీ నందు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రభుత్వ హాస్టల్ వసతిగృహం, ఇప్పుడున్న 138 మంది విద్యార్థుల సంఖ్య కనుగుణంగా లేదు. తరగతి గదులు, విశ్రాంతి తీసుకునే రూములు ఇరుకుగా ఉన్నవి. దీనిని గుర్తించి ప్రభుత్వం కొత్తగా పెరంగుడిపల్లి వద్ద నూతన భవనాల నిర్మాణం చేపట్టారు. దీనిని వెంటనే పూర్తి చేసి ఎస్టీ విద్యార్థుల గురుకుల పాఠశాలను అక్కడికి తరలించాలి.

**సంక్షేమ విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ..**
**ప్రభుత్వానికి కొరవడినచిత్తశుద్ది..**
**అడ్మిషన్స్ లేక మూతపడుతున్న హాస్టళ్లు...**

ఎస్సీ టు బాయ్స్ హాస్టల్ కనిగిరి దీనిని కంచర్ల వారి పల్లెకు షిఫ్ట్ చేశారు. బీసీ బాయ్స్ దొడ్డి చింతల క్లోజ్ చేసి దానిని బీసీ గర్ల్స్ గా మార్చి శీలంవారి పల్లికి షిఫ్ట్ చేశారు. పామూరు బీసీ వన్ బాయ్స్ క్లోజ్ చేసి చింతపూడు నాగులవరం షిఫ్ట్ చేశారు. కనిగిరి హెడ్ క్వార్టర్స్ లోని ఎస్సీ వన్ హాస్టల్ లో విద్యార్థుల అడ్మిషన్స్ లేనందున పి నాగులవరం కు షిఫ్ట్ చేయాలనే ప్రతిపాదనను విద్యార్థి, యువజన ప్రజాసంఘాలు తీవ్రంగా నిరసించాయి. దానితో ఈ ప్రతిపాదన ప్రస్తుతం ఆగి ఉంది. ప్రస్తుతం ఎస్సీ వెల్ఫేర్ కింద 10 ప్రీమెట్రిక్ హాస్టల్లో 788 మంది, రెండు పోస్టు మెట్రిక్ హాస్టల్ లో 142 మంది, మొత్తం 12 హాస్టల్స్ లో 930 మంది విద్యార్థులు ఉన్నారు. బీసీ వెల్ఫేర్ కింద 8 ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లో 597 మంది, రెండు పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో 155 మంది, మొత్తం పది హాస్టల్లో 752 మంది విద్యార్థులు ఉన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సంక్షేమాన్ని గురించి, నాణ్యమైన విద్య గురించి " గావు కేకలు "పెడుతున్న పాలకులు, నానాటికి హాస్టల్స్‌లో విద్యార్థుల సంఖ్య పడిపోవడానికి,హాస్టల్స్ మూతబడిపోవడానికి కారణాలుగా ఉన్న ఈ క్రింది ప్రశ్నలకు పాలకులు సమాధానం చెప్పగలరా.. హాస్టల్స్‌కు అన్ని సౌకర్యాలతో కూడిన భవనాలను ఎందుకు నిర్మించరు. ప్రతి హాస్టలుకు ఒక వార్డన్‌ను, నిర్వహణకు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించకుండా హాస్టల్స్ నడపడం, పిల్లల పర్యవేక్షణ, ఎలా సాధ్యం. ట్యూటర్స్ నియామకాలు వారికి వేతనాలు నిర్ణయములో ఉన్న నిజాయితీ ఎంత? పెరుగుతున్న ధరలు, పెరగని మెనూ ఛార్జీలు, మెనూ బకాయిల ను బకాయి పెడుతుంటే, రెగ్యులర్ మెనూ నిర్వహణ ఎలా సాధ్యం? ఇలాంటి స్థితిలో మీ పిల్లలను సంక్షేమ హాస్టల్ లో ఉంచి చదివించగలరా? సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించండి. మాటలలో కాదు, చేతలలో నిజాయితీని ప్రదర్శించండి.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 22)

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శంకరన్‌హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ, మౌలిక వసతుల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రింటింగ్, రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వం క్లస్టర్ డెవలప్‌మెంటుకు కోట్లాది రూపాయలు కేటాయించిందని, క్లస్టర్లు మంజూరైన నిర్వాహకులు కూడా ప్రత్యేక శ్రద్ధతో ముందుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పలు పరిశ్రమలకు సబ్సిడీ ప్రోత్సాహాలను వెంటనే మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని జిఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ మహబూబ్ బాషా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటరమణ, డ్వామా పీడీ గంగాభవాని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన్ సతీష్ కుమార్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శంకరన్‌హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదల్కైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులు ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ, మౌలిక వసతుల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రింటింగ్, రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వం క్లస్టర్ డెవలప్‌మెంటుకు కోట్లాది రూపాయలు కేటాయించిందని, క్లస్టర్లు మంజూరైన నిర్వాహకులు కూడా ప్రత్యేక శ్రద్ధతో ముందుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పలు పరిశ్రమలకు సబ్సిడీ ప్రోత్సాహాలను వెంటనే మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని జిఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ మహబూబ్ బాషా ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ వెంకటరమణ, డ్వామా పీడీ గంగాభవాని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన్ సతీష్ కుమార్, ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# వాహనదారులు హెల్మెట్ ధరించాలి

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఏప్రిల్ 22)

మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దిపాడు గ్రామంలో ఎస్సై శివరామయ్య ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ నడిపే వాహనదారులకు హెల్మెట్ లేకపోయినట్లయితే వారి వెహికల్స్‌ని సీజ్ చేసి హెల్మెట్ తెచ్చుకున్న వెంటనే హెల్మెట్ ధరించిన తర్వాత పంపించారు. యాక్సిడెంట్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఇది కేవలం ప్రజాప్రయోజన దృష్ట్యా మాత్రమే చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించేటప్పుడు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని తెలిపారు.



# ఘనంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి జన్మదిన వేడుకలు

### సూర్య కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహణ
### అనాథపిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పుట్టిన రోజు వేడుకలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలు పట్టణంలోని భాగ్యనరగ్ హౌసింగ్ బోర్డు కాలనిలోని బొమ్మరిల్లు అనాథాశ్రమంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసిన కల్యాణ్ చక్రవర్తి అనంతరం వారికి స్వీట్లు పంచిపెట్టారు. రూ.10,000 విలువగల నిత్యావసరాలను అందించారు. అనంతరం రామ్ నగర్ 3వ రోడ్డులోని బాలసదన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆయనే స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. పురందేశ్వరికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పురందేశ్వరి మేడం నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఆమె నాయకత్వంలో పనిచేయడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని చెప్పారు. పురందేశ్వరిగారిని భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండాయపాలెం ఎంపీటీసీ కుటుంబ సభ్యులపై దాడి అమానుషం

రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిపై పోలీసుల నిర్బంధం హేయం

అమానుషానికి పాల్పడిన పోలీసుల పై, దాడికి పాల్పడిన టిడిపి వర్గీయుల పై వెంటనే చర్యలు తీసుకోవాలి

వైసీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

గుండాయపాలెం ఎంపీటీసీ కుటుంబ సభ్యులపై టిడిపి మూకలు దాడి చేయడమే కాకుండా, రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిని అక్రమంగా పోలీసులు నిర్బంధించటం దుర్మార్గమని వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు పేర్కొన్నారు. ఒంగోలు మండలం గూండాయపాలెం గ్రామంలో సోమవారం చోటు చేసుకున్న ఘటనపై చుండూరు రవిబాబు ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో బాధితులను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గుండాయిపాలెం ఎంపీటీసీ కైలా వాణి భర్త ఏడుకొండలు, గ్రామస్తులపై టీడీపీ గూండాలు దాడి చేసి గాయపరచగా వారు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కి వెల్లి చికిత్స పొందుతున్న 5 మందిని తాలూకా పోలీసులు రాత్రి 12 గంటల సమయంలో నిర్బంధించి కనిపించకుండా (తాలూకా పోలీసులు నిర్బంధించడం జరిగింది) చేశారన్నారు. ఈ ఘటన తో కుటుంబసభ్యులు ఆందోళనకు గురయ్యారయ్యి తనను ఆశ్రయించారన్నారు. పోలీసులను బాధితులు ఎక్కడా ప్రశ్నిస్తే తమ వద్ద ఇటువంటి సమాచారం లేదని సమాధానం



చెప్పారన్నారు. అక్రమ నిర్బంధంలో ఉన్న బాధితులను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే కోర్టులో హాజరపరచాలని, ఎంపీటీసీ సభ్యులు ఇచ్చిన కేసును వెంటనే నమోదు చేయాలని రవి బాబు డిమాండ్ చేశారు. అనంతరం ఎస్పీని కలిసి కేసు తాలూకు వివరాలను తెలియజేసి బాధితులకు న్యాయం చేయాలని, బాధితులను నిర్బంధించిన పోలీసులకు చర్యలు తీసుకోవటంతో పాటుగా, దానికి పాల్పడిన వాళ్లపై కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రవిబాబు తాలూకా పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించడం జరిగింది. తర్వాత అందుబాటులోకి వచ్చిన తాలూకా సిఐ అజయ్ బాబు స్పందించి గూండాయపాలెం వైసిపి ఎంపీటీసీ కుటుంబ సభ్యులను వెంటనే కోర్టులో హాజరు పరుస్తానని తెలిపి, రవి బాబు ఇచ్చిన అర్జీలకు రసీదులు అందజేశారు. ఆయనతో పాటు బొట్ల సుబ్బారావు, కుట్టు బోయిన కోటి యాదవ్, రవణమ్మ పాల్గొన్నారు.

## గురుస్వామిని ఘనంగా సత్కరించిన విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు





(షణ్ముఖ వెలుగు, కొమరోలు, ఏప్రిల్ 22)

కొమరోలు మండలం అల్లినగరం శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి గురుస్వామిని మార్కాపురం జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమావేశంలో, మే నెల 31వ తేదీన పదవీ విరమణ చేయబోతున్న సందర్భంగా ముందస్తుగా మార్కాపురం డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సామ్యూల్ జాన్, ఒంగోలు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చంద్రమౌళీశ్వర్, ప్రధానోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్కాపురం డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సామ్యూల్ జాన్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి తన శక్తి వంచన లేకుండా అల్లినగరం ఉన్నత పాఠశాలను ఎంతో అభివృద్ధి చేశారని అదేవిధంగా తను ఎక్కడ పని చేసిన ఏ కేడర్ లో పనిచేసిన ఎంతో మంచి పేరు తెచ్చుకొని ఉత్తమ అవార్డులు పొందారని అభినందించారు. ఒంగోలు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ చంద్రమౌళీశ్వర్ మాట్లాడుతూ గురుస్వామి అల్లినగరం ఉన్నత పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే గాక ప్రధానోపాధ్యాయుడైన మొదటి సంవత్సరంలోనే పాఠశాలను సమూలంగా మార్చివేసి పాఠశాలలోని విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు మంచి మార్కులతో ఫలితాలు ఉపాధ్యాయుల సహకారంతో సాధించారని ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరంలోనే ప్రకాశం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు పొందడం కూడా చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎర్రగొండపాలెం గిద్దలూరు కనిగిరి నియోజకవర్గాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొండపి మండలం జాతీయ ఉపాధి పథకం ఏపీవోగా బాధ్యతలు స్వీకరించిన పి వెంకట్రావు

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 22)

కొండేపి ఏపీవోగా పని చేస్తున్న మహాలక్ష్మి బదిలీల్లో భాగంగా పొదిలి ఏపీవోగా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఒంగోలులో పనిచేస్తున్న ఏపీఓ వెంకట్రావు కొండేపి కి బదిలీపై వచ్చారు. మంగళవారం వారు బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని జాతీయ ఉపాధి పథకంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా విధులు నిర్వహిస్తానని నూతన బాధ్యతలు చేపట్టిన ఏపీవో వెంకటరావు తెలిపారు.



## విద్యుత్ రంగం బలోపేతానికి తక్షణ ఆర్థిక సాయం అవసరం

ఏపీ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 22)

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థికంగా సాయం చేయాలని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రాన్ని కోరారు. విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయక్‌కు మెమోరాండాన్ని అందజేశారు. ఏపీ పెద్ద ఎత్తున పునరుత్పాదక విద్యుత్‌ను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల కోసం గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రాజెక్టుకు తక్షణ ఆర్థిక సాయం కేంద్రం అందించాలని కోరారు. జాతీయ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్ ను జాతీయ గ్రిడ్ కు సమర్థవంతంగా కలిపేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఎంతో కీలకమని కేంద్ర మంత్రికి మంత్రి గొట్టిపాటి వివరించారు. అంతేగాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్మెంట్ జోన్ ఏర్పాటు కోసం సమగ్ర ఆర్థిక, సాంకేతిక సహకారం అవసరమని పేర్కొన్నారు. రెవమ్జ్ ద్వారా గ్రీన్ ఎనర్జీ వనరుల అంచనా, షెడ్యూలింగ్, గ్రిడ్ నిర్వహణను మెరుగుపరచగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎన్.పీ కుంట సోలార్ పార్క్ నుంచి ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక విద్యుత్ పై జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ ఛార్జీల నుండి మినహాయించాలని కేంద్ర మంత్రి నాయక్‌కు మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండాలంటే మినహాయింపు అత్యంత అవసరమని మంత్రి గొట్టిపాటి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్న వివిధ అంశాలపై కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

## ఎంసీఏ భవనంలో రోష్ని ఉర్దూ చానల్ లోగో, క్యాలెండర్

ఆవిష్కరించిన మేకపాటి మాలాద్రి, ఉబ్బా అశోక్ బాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

మంగళవారం ఒంగోలు పట్టణంలోనీ ఎంసీఏ భవనంలో రోష్ని ఉర్దూ చానల్ ఏపీఈజేయు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి అధ్యర్యంలో, ఆపేజు జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్ బాబు అధ్యక్షతన లోగో, క్యాలెండర్ ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఉర్దూ చానల్ మొట్ట మొదటిగా ప్రకాశం జిల్లాలో కొత్తగా ప్రారంభించడం చాలా సంతోషకరమని రోష్ని ఉర్దూ చానల్ కు తమ యూనియన్ ఎప్పుడు సహకారం ఉంటుందని అన్నారు. ఏపీఈజేయు



జిల్లా అధ్యక్షుడు ఉబ్బా అశోక్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో అన్ని వార్తలు సమీకరణలు చేసుకుంటూ ఎప్పటి కప్పుడు ప్రసారాలు చేసుకొని మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలి అని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. రోష్ని ఉర్దూ చానల్ అధినేత షేక్ అన్వర్ భాష మాట్లాడుతూ రోష్ని ఉర్దూ చానల్ అనేది సూర్యుని నుండి వచ్చే కిరణాలు , చందా మామ నుండి వచ్చే వెలుగు వచ్చే అర్థం అని అన్నారు. అందరూ బాగుండాలి అందులో మేము ఉండాలి అనే వినాదంతో కులమతాలకు , రాజకీయాలకు అతీతంగా మా ఉర్దూ చానల్ ముందు ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. అనంతరం లోగో, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో ఏపీఈజేయు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రికి, జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శైలజ, మహిళా పాత్రికేయులు జ్యోతి లకు రోష్ని ఉర్దూ చానల్ యాజమాన్యం వారు శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మీడియా మిత్రులకు, ఏపీఈజేయు నాయకులకు రోష్ని న్యూస్ చానల్ యాజమాన్యం, జిల్లా బ్యూరో షేక్ ఖుసీదా కృతజ్ఞతలు తెలిపారు



ఫొటో నెం. 20

## వసతి గృహానికి రాజకీయ రంగు పులమడం హేయమైన చర్య

దళిత బాలికల రక్షణ దృష్టిలో ఉంచుకునే జీహెచ్ఎస్ ఆవరణలో వసతి గృహ నిర్మాణం చేయాలి

దళిత నాయకులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 22)





యర్రగొండపాలెం నియోజకవర్గానికి 6 కోట్ల నిధులతో కేటాయించిన ఎస్సీ బాలికల వసతి గృహంకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థలాన్ని కేటాయిస్తే బాలికల రక్షణకు, వారి సౌకర్యానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని దళిత నాయకులు, ఎంఆర్‌పీఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం మండల విద్యా శాఖ అధికారి, పాఠశాల సిబ్బందికి అర్జీ సమర్పించారు. అయితే కొంతమంది రాజకీయ దురుద్దేశంతో ఇక్కడ వసతి గృహాన్ని కట్టకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. బాలికల వసతి గృహం కోసం పాఠశాల ఆవరణ స్థలాన్న కేటాయించడం వలన బాలకలకు రక్షణగా ఉంటుందని ఈ విషయాన్ని దృష్ఠిలో ఉంచుకుని పాఠశాల ఆవరణ స్థలాన్ని వసతి గృహానికి కేటాయించి, తక్షణ నిర్మాణానికి కృషి చేయాలని దళిత నాయకులు కోరారు. కార్యక్రమంలో దళిత నాయకులు చేదూరి లక్ష్మయ్య, కోట డేవిడ్, ఎంఆర్‌పీఎస్ నాయకులు వినయ్, చేదూరి కిషోర్, ముండ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 22)

కందుకూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ఉన్న సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో పనిచేసే సిబ్బంది హాజరును ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజా సమస్యల పై తక్షణమే స్పందించాలని, ప్రజా సంక్షేమమే పరమావధిగా, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే విధంగా ఉద్యోగులు పని చేయాలని, సమయపాలన విధిగా పాటించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. అనంతరం సచివాలయ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్న జ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి

హెచ్ఎం ఆదిల్

(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 22)

స్థానిక రంగా వీధి ఉర్దూ పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదిల్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం అవసరమని,సమగ్ర విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పనిసరని అన్నారు. చదువును మధ్యలో ఆపివేయడం వలన కలిగే నష్టాలను తల్లిదండ్రులకు వివరిస్తూ,విద్యా ఆవశ్యకతను ఉదహరించారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అందులోని విద్యా నైపుణ్యాలు,నైతిక అంశాలు,శారీరక,మానసిక స్వభావ స్వరూపాలను అర్థంచేసుకుని వైఖరిలో సానుకూలతను పెంపొందించాలన్నారు. విద్యార్థులు పాట పద్యాలు,ఆటపాటలతో అలరించారు. అనంతరం సహపంక్తి భోజనాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయురాలు బషీరున్, సిఆర్పీలు పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఒంగోలు నియోజకవర్గంలోని 22 మంది లబ్ధిదారులకు రూ.20,86,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అందజేశారు.

## బ్రహ్మోత్సవాల్లో పలు శాఖల పనితీరు భేష్

### మార్కాపురం జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 22)

గత కొద్దిరోజులుగా మార్కాపురం పట్టణంలో వెలసిన ప్రతి ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మార్కాపురం పట్టణంలో వివిధ శాఖల సిబ్బంది రాత్రి పగలు తేడా లేకుండా నిద్రాహారాలు మాని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ శక్తికి మించి సేవలందించిన వారందరికీ మార్కాపురం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ మంగళవారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పట్టణంలోని పోలీస్ శాఖ వారు శాంతి భద్రతలకు ఎటువంటి నష్టం జరగకుండా, ట్రాఫిక్ అంతరాయం జరగకుండా పర్యవేక్షించిన డీఎస్పీ, సిఐ, ఎస్ఐ, ఇతర ప్రాంతాల నుండి వచ్చి బందోబస్త్ నిర్వహించిన పోలీస్ సిబ్బందికి, జనసేన పార్టీ తరుపున మార్కాపురం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అలాగే మార్కాపురం మున్సిపల్ శాఖ శానిటరీ సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు, స్వచ్ఛందంగా, అన్న వితరణ, ఫలహారాలు, మజ్జిగ ప్యాకెట్లు సకాలంలో ప్రజలకు అందించి తోడ్పడిన ప్రతి ఒక్క దాతకు ఇమ్మడికాశీనాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## లక్ష్మీ చెన్నకేశవస్వామి హుండీ ఆదాయం రూ.7,68,597





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 22)

మార్కాపురం పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం నందు స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు..చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ రమణమ్మ, శ్రీశైల దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణ అధికారి గోలమారి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో స్వామి హుండీ ఆదాయం 25 రోజులకు రూ.7,68,597లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాద్, అదే విధంగా అన్ని శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గం

# సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తుంది

### కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 22)

కోవూరు నియోజకవర్గం చైతన్యవంతమైనదని సంపూర్ణ అక్షరాస్యత తప్పక సాధిస్తుందని తన ప్రగాఢ విశ్వాసమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మంగళవారం కోవూరులోని ఐసిడిఎస్ కేంద్రంలో నియోజకవర్గ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ మొబిలైజర్స్‌తో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఇతర అధికారులతో కలసి యం ఎల్ ఎ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, కోవూరు నియోజకవర్గం చైతన్యవంతమైనదని, గతంలో చేపట్టిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు విజయవంతంగా జరిగాయన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో గుర్తించిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు. ఇందుకు కావలసిన సహాయ సహకారాలు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమ వి పి ఆర్ ట్రస్ట్ ద్వారా సంపూర్ణంగా అందిస్తామని తెలిపారన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి తెలియనివారు ఎంతోమంది ఉన్నారని వారికి ఆయా పథకాల గురించి కనీస అవగాహన ఉండాలంటే అక్షరాస్యత తప్పనిసరన్నారు. నియోజకవర్గంలోని 82 పంచాయతీల్లోని గ్రామాల అభివృద్ధి స్థానిక నాయకులు, ప్రజలు చేతుల్లోనే ఉంటుందని తమ విశ్వాసమన్నారు. స్థానిక అవసరాలను గుర్తించి పరిష్కారం కొరకు కృషి చేసిన వారే నాయకులు అవుతారన్నారు. అలాగే అక్షరాస్యత కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని 138 హామ్లెట్స్ లో జరిగే విధంగా తీర్చిదిద్దారన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారాలన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్యులైన మహిళలు ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారుసంపూర్ణ అక్షరాస్యత సాధించే క్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్స్ తమ వంతు పాత్ర పోషించాలన్నారు. మనకు తెలిసిన విద్యను ఇతరులకు పంచడంలో ఆనందం ఉంటుందన్నారు. దానివల్ల పోయేదేమి ఉండదని పదిమందికి సహాయం చేశామనే ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. అందరూ ఒక తాటిపై నడిచి అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలు మేలుగోరే ప్రతి కార్యక్రమానికి ఈ ప్రాంత యం పి, యం ఎల్ ఎ లుగా ముందుంటామన్నారు.

**సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి చేయాలి**
**జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**

జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచే కృషిలో భాగంగా నియోజకవర్గం యూనిట్‌గా నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవతో కోవూరు నియోజకవర్గం ను ఎంపిక చేసామన్నారు. ఇందులో మొత్తం 22000 మంది నిరక్ష్యారాస్యుల ను గుర్తించామని, వారిని అక్షరాస్యులు గా తీర్చిదిద్దటమే కాకుండా, ఎంపిక చేసిన వారికి నరేగా పనుల్లో మస్టర్ వేసే విధానం, బ్యాంకింగ్ కార్యకలాపాలు, తదితర ప్రభుత్వ కార్యక్రమాల విధి విధానాలు, అమలు గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ఇందుకోసం 2500 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయులను నియమించామన్నారు. కోవూరు నియోజకవర్గం సంపూర్ణ అక్షరాశ్యత సాధించి జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా భావించకుండా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. నిరక్షరాస్యులకు వారి రోజువారి పనులకు ఆటంకం కలుగకుండా వారికి అనువైన సమయంలోనే అక్షరాలు నేర్పిస్తామన్నారు. ఇందుకోసం గుర్తించిన కమ్యూనిటీ మొబిలైజర్లు తమ వంతు కృషిచేసి నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరు ప్రతిరోజు హాజరయ్యేవిధంగా భాద్యత తీసుకోవాలన్నారుఆయా గ్రామస్తులు మొబిలైజర్స్ మాట వింటారనే నమ్మకంతో సమాజంలో వారికి ఉన్న విలువతో గుర్తించామన్నారు. వివిధ శాఖల ద్వారా జరిగే కార్యక్రమాలలో అక్షరాస్యత మొబలైజర్స్ ను ప్రత్యేకంగా గుర్తిస్తామన్నారు. అదేవిధంగా బాగా పనిచేసిన 10 మంది మొబిలైజర్స్ ను జిల్లాస్థాయిలో గుర్తించి ఆగస్టు 15 వేడుకలలో సన్మానిస్తామన్నారు. అలాగే మండల స్థాయిలో కూడా కొందరికి గుర్తింపు ఇస్తామన్నారు. ఆర్థిక సహాయం లభించకపోయినానిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దామనే గుర్తింపు సమాజంలో లభిస్తుందన్నారు. నేటి ఆధునిక యుగంలో నిరక్షరాస్యత ఉండడం సమాజానికి మంచిది కాదన్నారు. 90 రోజుల ప్రణాళికలో భాగంగా అక్షరాలు నేర్పించడమే కాకుండా ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలో మెళకువలు నేర్పిస్తామన్నారు. అక్షరాస్యత కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో జరిగే విధానం గురించి ప్రతినెల మొబిలైజర్స్ తో సమీక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య డిడి మహమ్మద్ ఆజాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో విద్యరమ, డ్వామా పిడి గంగాభవాని, డీఈవో బాలాజీ రావు, డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి, కోవూరు సర్పంచ్ విజయలక్ష్మి, స్థానిక నాయకులు చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 22)

అంగన్‌వాడీల్లో పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించి పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు ,సూపర్వైజర్లులతో అంగన్వాడిలో అమలవుతున్న అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ అంగన్వాడీలకు వచ్చే పిల్లలకు ఎదుగుదల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతినెలా ప్రతి కేంద్రంలోపిల్లల ఎత్తు బరువు సక్రమంగా చూసి రికార్డులలో నమోదు చేయాలన్నారు.ప్రత్యేకంగా బరువు తక్కువగా ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, సూపర్వైజర్లు, సిడిపిఓలు తరచుగా తనిఖీలు చేయాలని, డేటా నమోదు సక్రమంగా జరుగుతుందో లేదో పరిశీలించాలని సూచించారు .పిల్లలకిచ్చిన ప్లేయింగ్ కిట్స్ సక్రమంగా వినియోగపడుతున్నది లేనిది ఆరా తీశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లో అవగాహన కల్పించాలన్నారు. 18 ఏళ్ల లోపు వివాహం జరిగి గర్భం దాలిస్తే వచ్చే అవరోధాలను వివరించాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడి వర్కర్లు త్వరగా భర్తీ చేయాలన్నారు. అంగన్వాడీలలో టాయిలెట్స్ ,తాగునీటి వనరులు , వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ డ్వామా, ఆర్డబ్ల్యూయస్ అధికారుల సమన్వయంతో త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పిడిఐసిడిఎస్ సువర్ణ, ఏపీడీలు, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.




## పీవీఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్ట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 22)

సమగ్ర శిక్ష , ప్రకాశం జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాలలు నందు పనిచేస్తున్న పార్ట్ టైం ఆర్ట్, క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్స్ పీవీఆర్ బాలికల ఉన్నత పాఠశాల యందు ఆర్ట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ పెట్టడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారి అత్తింటి కిరణ్ కుమార్ ప్రారంభించారు. వారు సందర్శించి ఆర్ట్, క్రాఫ్ట్ బాగా చేశారని అభినందించి ప్రశంసించారు. పివిఆర్ బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ ఎంఈఓ పూర్ణచంద్రరావు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం టీచర్లు కళ్యాణి, మాధవాచారి, మధు ఆనంద్, మనీషా, శ్రీనివాసరావు, సుశీల రాణి ఎస్తేరు రాణి, వసుంధర పాల్గొన్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత ఆర్ట్ , క్రాఫ్ట్ వారిని గుర్తించి వారికి గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి అత్తింటి. కిరణ్ కుమార్‌కి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## బారాషహీద్ దర్గా నెల్లూరు రూరల్‌లో ఉండడం

### నా అదృష్టంగా భావిస్తున్నా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 22)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బారాషహీద్ దర్గాపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో బారాషహీద్ దర్గాలో రూ.85 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బారాషహీద్ దర్గా ముఖ ద్వారాలను పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముస్లిం పెద్దల సలహాలు, సూచనలతోనే బారాషహీద్ దర్గాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బారాషహీద్ దర్గా అభివృద్ధి కోసం గత 11 సంవత్సరాలుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాను. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

రూ.85 లక్షల వ్యయంతో బారాషహీద్ దర్గా ముఖద్వారాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి జులై నెలలో రొట్టెల పండుగ నాటికి ఒక ముఖ ద్వారం ప్రారంభించే విధంగా పనిచేస్తున్నాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి బారాషహీద్ దర్గా పై ప్రత్యేకమైన గౌరవం ఉంది. మంత్రి నారాయణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సహాయ సహకారాలతో రాబోయే రోజుల్లో బారాషహీద్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com